క్లుప్తంగా

ఉపాధిహామీ పనులు పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో ఉపాధిహామీ పనులను అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్ బుధవారం పరిశీలించారు. గ్రామశివారులోని గుట్ట వద్ద కందకాలు తవ్వే పనులు కూలీలు చేపడుతున్నారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పనులకు కూలీల సంఖ్య పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్, ఏపీవో రాజేందర్, కార్యదర్శి సులోచన, నరేశ్ తదితరులు ఉన్నారు.

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో

కోరుట్ల రూరల్: హరితహారంలో మొక్కలు నాటేందుకు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. మండలంలోని నాగులపేటలో నర్సరీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. గ్రామంలో ఉపాధి నిధులతో చేపగుతున్న సీసీరోడ్డు పనులను ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సుచరిత్, కార్యదర్శి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం



సీసీ రోడ్లు ప్రారంభిస్తున్న నరేశ్ రెడ్డి

మేడిపల్లి: భీమారం మండలంలోని మన్నెగూడెలో మల్లన్న ఆలయం, రేణుకా ఎల్లమ్మ గుడి, ప్రభు రాయుడి గుడికి వెళ్లే దారికి సంబంధించి సీసీ రోడ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒడ్యాడ్‌లో మల్లన్న పట్నాలలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తేలు నరేశ్, నర్సింగ రావు, గంట గంగరాజం, మహిపాల్ రెడ్డి,వడ్ల గంగాధర్, హరీశ్, ఉమ్మడి రవి, బొమ్మెన ప్రశాంత్, బూర్ల వరుణ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పక్కాగా పంపిణీ చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీవో వీరలక్ష్మి

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం లబ్ధిదారులకు పక్కాగా పంపిణీ చేయాలని సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. మండలంలోని నంచర్ల రెండో అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం సందర్శించి, రికార్డులు, హాజరు రిజిష్టర్, సరుకుల నిల్వ, చిన్నారుల ఎత్తు, బరువులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. మద్దులపల్లిమంలో ఏసీడీపీవో అరవింద కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుభద్ర, మహేశ్వరీ, అంగన్‌వాడీటీచర్లు ఉమారాణి, శోభ, రజిత పాల్గొన్నారు.

ఆలయ పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులను బుధవారం దేవాదాయశాఖ అధికారులు పరిశీలించారు. ఆలయ మండప నిర్మాణంతో పాటు, గోపురాల నిర్మాణ పనులు పరిశీలించిన దేవాదాయశాఖ డీఈ రాజేశ్, అసిస్టెంట్ స్తపతి వెంకటేశ్ పనులపై సమీక్షించి పలు సూచనలు చేశారు. వారి వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, ఈవో శ్రీనివాస్,ఆలయ మాజీ చైర్మన్ సుమన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణం

- నూతన మండలంలో నిర్మితమౌతున్న ప్రభుత్వ భవనాలు
- ఏళ్ల తర్వాత మొదలైన పనులు



బుగ్గారంలో కొనసాగుతున్న నూతన ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు

బుగ్గారం: నూతనంగా ఏర్పడిన బుగ్గారం మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు షురూ అయ్యాయి. ధర్మపురి మండలంలోని 8 గ్రామాలను,గొల్లపల్లి మండలంలోని 3 గ్రామాలను కలిపి బుగ్గారం కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేశారు.నూతన మండలంలో ఏర్పాటైనా తహసీల్దార్, ఎంపీడీవో,పోలీస్‌స్టేషన్,వ్యవసాయ తదితర ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగాయి. మండలం ఏర్పడి ఏళ్లు గడిచినా శాశ్వత భవనాల నిర్మాణంపై చర్యలు కరువయ్యాయి. నూతన భవనాలను నిర్మించడానికి గతంలో సర్వేలు చేయడం, స్థలాలు పరిశీలించడం అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధులు పరిమితమయ్యారు.నిర్మాణాలు మాత్రం ప్రారంభించలేకపోయారు. మండలవాసులు సైతం పలుమార్లు భవనాల నిర్మాణంపై స్థానిక ప్రజాప్రతినిధుల,అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చొరవతో మండల కేంద్రంలోని గడీ ప్రాంతంలో రూ.2.50 కోట్లతో తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయాలు, ఎదురుబోర్ల ప్రాంతంలో రూ.1.43 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడానికి పనులు ప్రారంభమయ్యాయి. మొదటగా గ్రామం నడిబొడ్డున గడీ ప్రాంతంలో ఎంపీడీవో కార్యాలయ భవన పనులు కొనసాగుతున్నాయి. నూతన భవనాలను సకాలంలో నిర్మిస్తే మండలవాసులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

ఠాణా నిర్మాణానికి స్థలమేదీ?

ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం ప్రారంభం కాగా, పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి మాత్రం ఇంకా స్థలం దొరకడం లేదు.మండల కేంద్రంలో పలు చోట్ల స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఎంపికపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.గతంలో గోవులాపూర్ రోడ్డులోని వాటర్‌ట్యాంకు సమీపంలో అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేయగా ఈ స్థలంపై వివాదం ఏర్పడింది. దీంతో పోలీస్‌స్టేషన్ నిర్మాణంపై సందిగ్ధం ఏర్పడింది. పోలీస్‌స్టేషన్‌ల అప్‌గ్రేడేషన్,కొత్తవాటి నిర్మాణానికి పోలీస్‌శాఖ ప్రస్తుతం కసరత్తు చేస్తోంది.ఈ నేపథ్యంలో బుగ్గారంలో స్థల సమస్య కొలిక్కివస్తే ఠాణా నిర్మాణం మరింత సులువయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్ర భవనంలో పోలీస్‌స్టేషన్ కొనసాగుతోంది. దీంతో గ్రామంలో ఆరోగ్య సేవల కోసం వచ్చేవారికి భవనం లేకుండాపోయింది.

నాణ్యతలో రాజీపడకూడదు



నూతన మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం ప్రారంభం కావడం సంతోషంగా ఉంది.పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి.అలాగే గ్రామం నడిబొడ్డున గల విలువైన స్థలాన్ని భవనాల నిర్మాణం కోసం దానం చేసిన సదాశివరావు గారి కుంటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

– చుక్క గంగారెడ్డి
వీడీసీ నాయకుడు, ఆర్టీఐ కార్యకర్త

త్వరగా పూర్తిచేయడానికి కృషి



బుగ్గారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తిచేయడానికి కృషిచేస్తున్నాము. ప్రస్తుతం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల భవనాల నిర్మాణం కొనసాగుతోంది.మరికొద్ది రోజులలో పీహెచ్‌సీ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– మహేంద్ర, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్



చైర్మన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కలెక్టర్

జగిత్యాలటౌన్: జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్‌ను కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు.

బీసీ నాయకులు..

జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్, కమిటీ సభ్యులను బుధవారం జగిత్యాల మెడికల్ కాలేజీ గెస్ట్‌హౌజ్‌లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీలకు చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కమిషన్ చైర్మన్ కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌ను సన్మానిస్తున్న నాయకులు

ధర్మపురి: పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్‌ను కోరారు. ఇటీవల ధర్మపురి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిని ఆయనను కలిసి సన్మానించారు. పట్టణ సమస్యలను తను దృష్టి కి తీసుకెళ్లారు. ధర్మపురిలో డంపింగ్‌యార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, సుమారు కోటి రూ.లతో నిర్మించిన శ్మశానవాటిను ఉపయోగంలోకి తీసుకురావాలని ఇతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్‌కుమార్, దివిటి శ్రీధర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



డ్యాన్స్ ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

జగిత్యాల: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ల్యుమినస్ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, నేటి యువత బెట్టింగ్ యాప్‌లతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల కోసం అన్ని రకాల చేయూతనందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

మెట్‌పల్లిరూరల్: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని 17 గ్రామాల్లో ఏడాదిలో చేపట్టిన వివిధ పనులపై అధికారులు నివేదికను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ. 5.59 కోట్ల పనులు చేపట్టగా,పలు విషయాల్లో తేడాలు జరిగినట్లు గుర్తించి పలువురికి రూ.23 వేలు జరిమానా విధించారు. కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్,అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్,ఏపీవో కొమురయ్య,టెక్నికల్ అసిస్టెంట్‌లు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

కామర్స్‌తో ఉద్యోగ అవకాశాలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

జగిత్యాల: కామర్స్ విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని రామకృష్ణ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలనే టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీపాద నరేశ్, కొక్కుల రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పనుల్లో జాప్యం.. పంచాయతీలకు శాపం

ఈ ఫొటోలో కనిపిస్తోంది మెట్‌పల్లి మండలం అల్లూరి సీతారామరాజు తండా(ఏఎస్ఆర్ తండా) పంచాయతీ భవనం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.ఏళ్ల నాటి పాత భవనంలోనే కార్యకలాపాలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది.



- జీపీలకు సొంత భవనాలు కరువు
- పరిపాలన పరంగా ఇబ్బందులు
- అసౌకర్యాలతోనే నెట్టుకొస్తున్న వైనం
- గడువు పూర్తయినా ప్రారంభం కాని పనులు

మెట్‌పల్లిరూరల్: గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు కరువయ్యాయి.ఏళ్ల తరబడి సొంత భవనాలు లేక పాలనపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నూతనంగా ఏర్పడిన పంచాయతీలతో పాటు శిథిలమైన వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి గతంలో నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొన్ని చోట్ల భవనాలు నిర్మించినప్పటికీ, మిగతా చోట్ల నిర్మాణ పనులు మొత్తానికే ప్రారంభించలేదు.ఫలితంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల విషయంలో గ్రహణం వీడడం లేదు. భవన నిర్మాణ పనుల గడువు పూర్తయినప్పటికీ ఇప్పటికీ కొన్ని చోట్ల పనులు ప్రారంభంకాకపోవడం గమనార్హం.

13 పంచాయతీలకు మంజూరు

మెట్‌పల్లి మండలంలో మొత్తం 13 పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి.ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.ఇందులో ఉపాధి హామీ పథకం నుంచి 11 పంచాయతీలకు,ఎస్డీఎఫ్ నుంచి 2 పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి. 8 చోట్ల పంచాయతీ భవన నిర్మాణాలు పూర్తికాగా,మిగతా 5 చోట్ల పనులు మొత్తానికే ప్రారంభంకాలేదు. స్థల వివాదం,కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడంతో మిగతా భవన నిర్మాణాల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు.

అన్నింటికీ అవస్థలే..

పంచాయతీలకు సొంత భవనాలు లేకపోవడంతో పాఠశాల భవనాలు,పాత భవనాలు,సంఘాల భవనాల్లో నుంచి పాలన కొనసాగిస్తున్నారు.కానీ అక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.రికార్డులు భద్రపరచడానికి, సమావేశాలు నిర్వహించేందుకు, విధుల నిర్వహణతో పాటు ఇతరాత్ర విషయాల్లో అవస్థలు పడుతున్నారు. కొత్త పంచాయతీ భవన నిర్మాణాల జాప్యంపై అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లామని,అయినప్పటికీ పనులు ప్రారంభంకాలేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏళ్లు గడిచినా భవనం లేదు



మా గ్రామం పంచాయతీగా ఏర్పడి ఏళ్లు అవుతోంది.ఇప్పటికీ గ్రామ పంచాయతీకి సొంత భవనం లేదు.ప్రభుత్వ పాఠశాల భవనంలోనే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.కొత్త పంచాయతీ భవనాన్ని నిర్మించాలి.

– ప్రభాకర్, గ్రామస్తుడు,
ఏఎస్ఆర్ తండా



సారంగాపూర్: మండలంలోని బట్టపల్లి గ్రామంలో పదేళ్ల క్రితం ప్రారంభించిన అంబేద్కర్ సంఘ భవన నిర్మాణం ఇంకా అసంపూర్తిగానే ఉంది. ఇప్పటి వరకు ఈ భవన నిర్మాణం కోసం విడతల వారీగా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం వ్యయం చేసింది. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: రాజమల్లయ్య
ఏఈ, పీఆర్,సారంగాపూర్, సెల్‌ఫోన్ నంబర్: 9440036348

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

రైతులు ఆయిల్ పాం సాగు చేయాలి



జోగిన్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నాగమణి

కోరుట్ల రూరల్: ఆయిల్‌పాం సాగుపై మండల మండల వ్యవసాయ అధికారి నాగమణి బుధవారం అవగాహన కల్పించారు. కోరుట్ల మండలం జోగిన్‌పల్లిలో రైతులతో మాట్లాడారు. ఆయిల్ పాం మొక్కలను రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు హార్టి కల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రజనీ వద్ద పూర్తి వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

మల్యాల: ఆయిల్ పాం సాగుతో ఎకరానికి నికరంగా లక్ష ఆదాయం సమకూరుతుందని, రైతులు ఆయిల్‌పాం సాగువైపు అడుగులు వేయాలని మండల వ్యవసాయాధికారి కె.చంద్రదీపక్ అన్నారు. మానాలలో రైతులకు ఆయిల్ పాం సాగుపై ఏవో అవగాహన కల్పించారు. ఆయిల్‌పాం సాగులో కలిగే ప్రయోజనాలు వివరించారు. సాగు చేపట్టిన నాలుగేళ్ల నుంచి 30 ఏళ్ల వరకు పంట చేతికి వస్తుందన్నారు. ఎకరానికి సుమారు రూ.1లక్ష నికర ఆదాయం సమకూరుతుందన్నారు. డ్రిప్ పరికరాలు సన్నకారు, చిన్న రైతులకు 90 శాతం రాయితీ ఎస్సీ, ఎస్టీలకు 100శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు ఏవో,ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో మంజుల, రైతులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు జరుపుతున్న ప్రొక్లైన్ సీజ్

కోరుట్ల రూరల్: మండలంలోని మాదాపూర్ శివారులోని ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు జరుపుతున్న ప్రొక్లయిన్‌ను బుధవారం మైనింగ్ ఏడీ జైరాం సింగ్ సీజ్ చేశారు. గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 342లో గల గుట్టకు అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లటంతో కలెక్టర్ ఆదేశాలతో జగిత్యాల మైనింగ్ ఏడీ జైరాం సింగ్ ప్రొక్లయిన్‌ను పట్టుకుని సీజ్ చేశారు. అక్రమంగా మట్టి , మొరం తవ్వకాలు జరిపితే చట్ట పరంగా చర్యలు తప్పవని ఏడీ హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వై. రాజేందర్ రావు, అధికారులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన చాడాల గంగారెడ్డి గత కొద్దిరోజుల క్రితం మృతిచెందగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును బుధవారం ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజన్ మేనేజర్ అనిల్ సీనియర్ మేనేజర్ పల్లికొండ రాజేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ మహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలిగా అల్లె వనిత



వనిత

రాయికల్: పట్టణానికి చెందిన న్యాయవాది అల్లె వనితను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలిగా నియమిస్తూ రాష్ట్ర లీగల్ అడ్వైజ్ లెజిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి తిరుపతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

విద్యార్థికి అభినందన

కథలాపూర్: మండలకేంద్రంలోని మన స్కూల్‌కు చెందిన శంభోజి శశాంక్ అనే విద్యార్థి నవోదయ స్కూల్‌లో సీటు సాధించినట్లు కరస్పాండెంట్ మిట్టపెల్లి కిషన్ బుధవారం తెలి పారు. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వపాప హరణం పంచాంగ శ్రావణం

రాయికల్: సర్వపాప హరణం పంచాంగ శ్రావణం అని జ్యోతిష్య జ్ఞానరత్న అవార్డు గ్రహీత రమేశ్‌శర్మ అన్నారు. రాయికల్ పట్టణంలో బుధవారం పంచాంగ శ్రావణం బుక్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రకృతిలో మార్పులు సంభవించే ఉగాది నిజమైన నూతన సంవత్సరం అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు ఉమకాంత్, చెరుకు మహేశ్వరశర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రైవేట్ స్కూల్ టీచర్ మృతి



అనురాధ (ఫైల్)

మల్యాల: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బోగ అనురాధ గుండెపోటుతో మృతిచెందింది. మల్యాలకు చెందిన అనురాధ స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. బుధవారం పాఠశాలకు వెళ్లిన అనురాధ గుండెలో నొప్పి వస్తుందని తెలుపడంతో స్కూల్ యాజమాన్యం జగిత్యాల ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కేజీబీవీలో డీఈవో తనిఖీ

సారంగాపూర్: నూతనంగా ప్రారంభమైన బీర్‌పూర్ కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి కె. రాము బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో అన్ని సబ్జెక్టు లో మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంట గదిని సందర్శించి వస్తువుల నాణ్యతను పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.